# అక్షరాభ్యాసం - CD1 -అక్షర రత్నాలు

**Contributor: RAJESWARI.M**

◈అక్షర విద్య ఆధ్యాత్మ విద్య. అక్షరము నాశనము లేనిది. అక్షరములు అక్షయుడైన ఆ పరమాత్మని తెలియ చేస్తున్నాయి.

◈అక్షరం అంటే పతంజలి ఇచ్చిన నిర్వచనం:

న క్షరం విద్యతే అక్షరం –అక్షరానికి నాశనం లేదు.

న క్షీయతే అక్షరం – ఏది తరిగిపోదో అది అక్షరం.

నాతీతివా నక్షరం –అక్షరంకన్న అతీతమైనది లేదు .

ప్రాప్నోతి ఇతి అక్షరం –పొందించునది అక్షరం,

అంటే సమస్త వేద శాస్త్రాలను అధ్యయనము చేసిన ఫలితం పొందవచ్చు.

◈వేదాలు నారాయణుని రూపాలు. వేదాలకు మూలం అక్షరాలు. అభ్యాసం అంటే అనుష్ఠానం. ( practice or exercise ). అక్షరాలు భగవత్ స్వరూపాలు అని భారతీయులు భావిస్తారు.

◈భారతీయులు ముఖ్యంగా తెలుగువారు అక్షరాభ్యాసంలో "ఓనమాలు"దిద్దుతారు. " ఓం నమశ్శివాయ" మహామంత్రం.నేరుగా పిల్లలకు ఇవ్వరాదు. మార్పుచేసి ఇస్తే వారిపై తీవ్రత పడదు, ప్రభావం ఉంటుంది.

◈ "ఓం నమః శివాయః సిద్ధం నమః" తో అక్షరాభ్యాసం చేస్తారు. పంచాక్షరీతో అక్షరాలు దిద్దుకున్నవారు భారతీయులు. ఇది గర్వకారణం అన్నారు అప్పయ్యదీక్షితులువారు.

◈అక్షరక్రమంలో దాగిన ఔచిత్యం ఏమిటి? ఋషి హృదయం ఏమిటి? కల్పన

ఏమిటి? అన్నవి ప్రశ్నలు. అక్షరక్రమంలో అద్భుతమైన విజ్ఞానం ఉంది.

వ్యవహారానికి, పరమార్ధనికి కూడా అక్షరాల ఆవశ్యకత ఉంది.

మాట భగవంతుడు కాదు. మాట, మనస్సు రెండూ భగవంతుని తెలుసుకోగల మార్గాలు .

భారతీయ సంస్కృతి. ఇహము, పరము ఎలా పొందాలో తెలియచేస్తుంది.

మంత్రము కానీ అక్షరం లేదు, ఔషదంకాని మూలము( వేరు) లేదు, అంటే అక్షరాలన్నీ మంత్రాలే. ఏ అక్షరం దేనితో కలిపితే మంత్రం అవుతుందో ఋషికి మాత్రమే తెలుసు.

అక్షరక్రమంలో ప్రత్యేకత వుంది. “అ" తో మొదలై “హ” తో పూర్తి అవుతాయి. అక్షరాలన్నీ”అమ్మ” రూపాలే. ఆ తల్లి అక్షరరూపిణి. అమ్మ “మాతృకావర్ణరూపిణి”.

మాతృకలు అంటే అమ్మలు. అమ్మలు అని ఉరుకుంటే చాలదు. అయ్యకూడా ఉండాలి, అందుకనే అక్షరాలు 'శివశక్త్యాత్మకలు'.

అక్షర పరబ్రహ్మ శివుడు, క్షరమైన ప్రకృతి, అక్షరుడైన జీవుడు కి ఎవరు అతీతుడో, ఈ రెండింటిని ఎవరు నియమిస్తారో (శివుడు, విష్ణువు, శక్తి ) ఆయనే పురుషోత్తముడు. అక్షరాలన్నీ అక్షరుడైన పరబ్రహ్మంని తెలియచేస్తున్నాయి.

శరీర క్షేత్రంలో ప్రతివారిలో 50 శక్తిపీఠాలు వున్నాయి. షట్చక్రాలు ప్రతివారిలో ఉంటాయి. వీటి జ్ఞానం హిందువుల విజ్ఞానంలో ఉన్నది.

ఒక్కో చక్రానికి అక్షరాలు ఉంటాయి;

విశుద్ధ చక్రం - 16 , అనాహత చక్రం - 12 , మణిపుర - 10 ,

స్వాధిష్టాన - 6 , మూలాధార - 4 , ఆజ్ఞాచక్ర - 2;

మొత్తం 50 అక్షరాలు. అన్ని అక్షరాలు సహస్రారంలో ఉంటాయి. ఆగమ శాస్త్రంలో అక్షర దేవతని అక్షర రూపంగా, స్వర రూపంగా ఎలా ఉపాసన చెయ్యాలి అన్నది ఉంది.

❖మానవుడు పురుషుడు, అంటే పూర్ణుడు, ఇతర జంతువులకంటే గొప్పగుణం ఉంది. మానవునికి మాత్రం అక్షరాలు పలికే శక్తి వుంది, అందుకనే పూర్ణుడు, పురుషుడు.

❖వాక్కు నాలుగు భాగాలుగా వ్యక్తమవుతుంది. చివరకు పలికే మాటగా బయటకు వస్తుంది;

❖❖పరా ; సంకల్పం చైతన్యం ద్వారా ప్రేరేపింపబడి మూలాధార చక్రం దగ్గరకు వెళ్ళుతుంది.

❖❖పశ్యంతి ; ఏమి మాట్లాడాలి అన్న భావన

❖❖మధ్యమ ; ఏ అక్షరాలు అన్నది నిత్యయం చెయ్యడం

❖❖వైఖరి ; మాట్లాడే మాట. వేరు లాంటివి పరా, పశ్యంతి . కొమ్మలు, రెమ్మలు, పువ్వులు లాంటిది వైఖరి. ఈ నాలుగు కలిపితే నాధం, అదే ప్రాణం. బ్రతుకుకి పనికివచ్చే అక్షరాభ్యాసం.

❖ "పాణిని, పతంజలి, కాత్యాయనుడు"ఈ ముగ్గురు ఋషులు చిరస్మరణీయులు అక్షర జ్ఞానం, క్రమం ఇచ్చిన మహాఋషులు.

❖పాణిని అక్షరక్రమం గురించి " నా బుద్ధికి తోచింది కాదు, పరమేశ్వరుని అనుగ్రహం వలన స్ఫురించింది అన్నారు.

◆పతంజలి త్రికరణాలు శుద్ధికి యోగ, శబ్ద , వైద్య శాస్త్రాలు ఇచ్చేరు. యోగం వలన మనస్సు, శబ్దంవలన వాక్కు, వైద్యం వలన శరీరం సంస్కరించుకోమని చెప్పేరు. శుద్ధం చేసుకుంటే సిద్ధి లభిస్తుంది.

◆అక్షరాలు ఎలా జనించాయి? పరమశివుడు నటరాజై నాట్యం ముగించిన తరువాత, 14 సార్లు డమరుకం మ్రోగించారు. సిద్ధపురుషులు విన్నారు. శివుడు మ్రోగించాడు అంటే మనలను ఉద్ధరించడానికి అని సిద్ధపురుషులు తలచారు. మనకి చేసిన ఉపదేశమే ఈ డమరుకం నుండి వచ్చిన శబ్దాలు అని గ్రహించారు. ఏమిటో తెలియలేదు. నందికేశ్వరుని దగ్గరకువెళ్లి అడిగేరు. " విశ్వవిజ్ఞాన రహస్యం, బ్రహ్మవిద్య" వుంది, అని నందికేశ్వరుడు 14 సూత్రాలతో ఒక ఉపనిషత్తు చెప్పేరు.

◆వేదాలన్నీ నందికేశ్వరుడు చెప్పిన ఉపనిషత్తులోనుండే పుట్టేయి. సర్వవేదాలు ఏ పరబ్రహ్మనుండి వచ్చాయో, ఏ పరబ్రహ్మ విశ్వమంతా వున్నాడో, విశ్వానికి అతీతుడో, ఈ రెండింటికి పనికివచ్చే విద్యే ఈ 14 శబ్దాల శాస్త్రం. అవే అక్షరాలు. ఇవి మాహేశ్వర సూత్రాలు, అక్షరక్రమం చెప్తాయి.

◆అక్షరాలన్నీ విజ్ఞానమే. మాహేశ్వర సూత్రాలకు భాష్యం 26 శ్లోకాలతో నందీశ్వరుడు ఇచ్చారు. లలితాసహస్రనామ స్తోత్రం లో "నామపారాయణప్రీతా నందివిద్యా నటేశ్వరీ", ముందుగా మనకు అక్షరవిద్యను ఇచ్చిన ఆచార్యులు నందీశ్వరుడు . ఈ విద్యను "నందికేశ్వర వృత్తి ; కాశిక (Illumination , తెలియచేయునది ); కారిక" అంటారు. తరువాత విస్తారంగా వ్రాసినవారు ఉపమన్యు మహాఋషి.

◆14 సూత్రాలలో 43 అక్షరాలు, విస్తారంచేస్తే 50 అక్షరాలు. అక్షరాలు

భగవంతుని లేక భగవతి నామాలు. 50 అక్షరాలు అమ్మయొక్క 50 నామాలు. అమ్మవారి 50 శక్తిపీఠాలు అంటే 50 అక్షరాలు.

50 అక్షరాలను "వర్ణసమామ్నాయము"అని, దీనిని " నారాయణవిద్య" అని అంటారు. అక్షరాలు శివ, శక్తి , నారాయణ రూపాలు.

భూత లిపి : పంచభూత సంబంధమైన అక్షరలిపి. భూతలిపితో మంత్రంకలుపుతూ జపం చెయ్యడం ఒక ప్రక్రియ. గురువులద్వారా నేర్చుకోవాలి. మహోపాశకుడై, అక్షరసిద్ధిని పొందాలి. ఆ దేవత అనుగ్రహం పొందితే , వారు పలికిన అక్షరం మంత్రం అవుతుంది.

శ్రీచక్ర పరంగా అక్షరాలు : బిందువు విచ్చుకుంటే 9 ఆవరణలు కనబడుతాయి. బిందువు చుట్టూ ఒక్క త్రికోణం, తరువాత 8 త్రికోణాల ఆవరణం, తరువాత 10 త్రికోణాలుకలిగిన ఆవరణము, మరల 10 త్రికోణాలు వున్న ఆవరణం, చివరగా 14 త్రికోణాల ఆవరణము కలిగి ఉన్నది. మొత్తము 43 అక్షరాల త్రికోణాలు. అమ్మ "మాతృకావర్ణరూపిణి".